తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్
ఆదివారం
21 జూన్ 2026
పేజీలు : 08

# వైద్యులపై దాడి దారుణం

## వైద్యులపై దాడులు సహించం

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి డాక్టర్ అశోక్ కుమార్



తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన ఓ రోగి కుటుంబ సభ్యులు వైద్యులు,ఆసుపత్రి సిబ్బందిపై దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది.రోగులకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న కాకతీయ ఆస్పత్రిపై జరిగిన దాడిని ఉప్పల్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రులు, వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు చేయడం సమాజానికి మంచిది కాదని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

బోడుప్పల్-జూన్ 20 (జనం సాక్షి):

# సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నాడు

- సీఎం రేవంత్ రెడ్డి రైతుల సమస్యలపై మాట్లాడాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి
- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





## మోటర్లకు మీటర్లు పెడితే

# సహించేది లేదు

### ఎరువుల కొనుగోలులో రైతుల కోసం పెట్టిన యాప్‌ను తీసివేయాలి

- రైతులకు అందరికి భీమా ప్రీమియం కట్టాలి.
- రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహించాలి
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఫరూఖ్ నగర్, జూన్ 20 (జనం సాక్షి):

రైతుల మోటర్లకు మీటర్లు పెడితే సహించేది లేదని,గతంలో కేంద్ర ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెడతామంటే కేసీఆర్ ఒప్పుకోలేదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం నాడు షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రైతుల మోటర్లకు మీటర్లను పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తుందని,అలా జరిగితే బిఆరెస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టిన రైతుకు క్షేమం జరగాలని రైతు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు. అధికారంలో వచ్చే వరకు రైతుల గురించి మాట్లాడతారే తప్ప అధికారంలోకి వచ్చాక రైతుల గురించి పట్టించుకోరని అన్నారు. బిఆరెస్ అధికారంలోకి రాకముందు రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని, పంటలకు నీరు పెట్టేందుకు రాత్రి సమయాలలో పంటల దగ్గర ఉండేవారని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతుల ఇబ్బందులు తలెత్తకుండా చూసాడని వివరించారు. రైతు పెట్టుబడి కోసం రైతు బంధు ఇచ్చాడని, రైతులు ఎవరైనా మరణిస్తే రైతు బంధుల్లాంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత చెరువుల ను పునరుద్ధరణ చేశారని, చెరువులలో నీరు స్టోరేజి ఉండడం వలన గ్రౌండ్ లెవెల్ నీరు పెరిగిందన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కరెంట్ కోతలు లేని రాష్ట్రం గా మార్చారని అన్నారు.కరోన సమయంలో సైతం ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నది గత బిఆరెస్ ప్రభుత్వం అని తెలిపారు.ఎరువుల కొనుగోలులో రైతుల కోసం పెట్టిన యాప్ ను వెంటనే తీసివేయాలని అన్నారు.యాప్ ద్వారా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. యూరియా దొరకక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల కోసం గోదాములను కట్టించారని, ఇప్పుడు వాటిని వాడే పరిస్థితిలో లేరని అన్నారు.చాలా మంది రైతులకు రైతు భీమా ఇంకా కట్టలేదని వెంటనే రైతు భీమా చెల్లించాలని వివరించారు.

అంతేకాకుండా రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనాలని తెలిపారు. రైతులకు ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహించాలని అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు రైతులు చాలా సంతోషంగా ఉన్నారని అలాంటి రోజులు మళ్లీ రావాలని అన్నారు. రైతు బంధు సకాలంలో వేసి రైతులు పంట పండించే విధంగా సహకారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో

# ఎరువుల పంపిణీ

- పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి
- ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి రెడ్డి





# ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన మౌలిక వసతులు

### చేవెళ్లలో రౌండ్ టేబుల్ ఇండియా 134 ఆధ్వర్యంలో 14 కొత్త తరగతి గదులు

- నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు స్థాయి విద్య లక్ష్యం
- ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు
- విద్యారంగ అభివృద్ధికి సహకారం అభినందనీయం

# సమస్యల పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం

- తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఢిల్లీ నమూనావే
- తెలంగాణలో ఆమ్ ఆద్మీ ని గెలిపిస్తే విద్య, వైద్యం ఫ్రీగా అందిస్తాం
- రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్



# కోక్లియర్ ఇంప్లాంట్ టెక్నాలజీలపై మాక్ ఐకాన్-26లో మేధోమథనం




**ఖైరతాబాద్, జూన్ 20 (జనంసాక్షి) :** వినికిడి లోపమున్న చిన్నారుల్లో మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే ఆధునిక విధానాలపై నిపుణులు 'మాక్ ఐకాన్- 20 26' సదస్సులో చర్చించారు. కోక్లియర్ ఇంప్లాంట్ రంగంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లిని కల్ సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణపై మేధోమథ నం జరిగిందని మా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఎంఐఎస్‌హెచ్) వ్యవస్థాపకులు, చైర్మ న్ జి.సునీత కుమార్ తెలిపారు. మా ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్, మా ఈఎన్‌టీ హాస్పి టల్స్ సంయుక్త ఆధ్వర్యంలో, అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిసెబిలిటీస్ సహకారంతో జూన్ 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో ఈ సదస్సు నిర్వహిస్తు న్నారు. 'ఫ్రమ్ సైన్స్ టు క్లినికల్ ప్రాక్టీస్' అనే అంశంపై జరు గుతున్న ఈ కార్యక్రమానికి రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు లభించింది. సదస్సు ప్రారంభ కార్య క్రమంలో డాక్టర్ సుమన్ కుమార్, ప్రొఫెసర్ రాజశేఖర్, రవి వడ్లమాని, రమేష్ వంగల, శివాని తివ్రేవాలా తదితరులు పాల్గొన్నారు. 2004 నుంచి కోక్లియర్ ఇంప్లాంట్ సేవల్లో ముందంజలో ఉన్న మా ఈఎన్‌టీ హాస్పిటల్స్ ఇప్పటివరకు 750కు పైగా విజయవంత మైన శస్త్రచికిత్సలు నిర్వహిం చిందని సునీత కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 150 మంది నిపుణులు, ఆడియాలజిస్టు లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్న ఈ రెండు రోజుల సదస్సులో కోక్లియర్ ఇంప్లాంట్ అర్హ త ప్రమాణాలు, శస్త్రచికిత్స విధానాలు, మ్యాపింగ్, తాజా సాంకేతిక పురోగతులపై నిపుణుల ఉపన్యా సాలు, ప్యానెల్ చర్చలు జరగనున్నాయి.



# యువతలో భద్రతా చైతన్యం పెంపొందించడమే లక్ష్యం

## రక్షణ నేత్రం - సురక్ష మిత్ర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**తాండూరు జూన్ 20(జనంసాక్షి)** పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన రక్షణ నేత్రం - సురక్ష మిత్ర అవగాహన కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన పాఠశాల, కళాశాల విద్యార్థులకు భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. రక్షణ నేత్రం, సురక్ష మిత్ర కార్యక్రమాల ద్వారా యువతలో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూరు పట్టణ సీఐ పరమేష్, ఎస్ఐలు విట్టల్ రెడ్డి, నుమన్ అలీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రమాదం పక్కనుండి పటేల్‌నగర్‌వాసుల పయనం



**అంబర్పేట్, జూన్ 20 (జనంసాక్షి) :** అంబర్పేట్ పటేల్ నగర్ నరేందర్ నగర్ లోని జలమండలి మెయిన్ హోల్ కుంగిపోయి నందున వాహనదారులు, పాదాచార్యులు పడిపోవడం జరుగుతుంది. ఇక్కడ ఎటువంటి హెచ్చరిక బోర్డులు కూడా లేనందున తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. రాత్రిపూట ఇక్కడ వీధిదీపాలు కూడా వెలగకపోవడంతో చీకట్లో తరచూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని బస్తివాసులు స్థానిక బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ యశ్వంత్ కు సమాచారం అందించగా, యశ్వంత్ సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి త్వరగా పనులు పూర్తిచేయాలని కోరడం జరిగింది.

# బలమైన ఈదురుగాలులకు కూలిన పురాతనమైన వేప చెట్టు



**బంట్వారం, జూన్ 20 (జనంసాక్షి) :** బంట్వారం మండల కేంద్రంలో వీచిన బలమైన ఈదురు గాలులకు పురాతనమైన వేప చెట్టు కూలి ఉప్పరి నాగమణి ఇంటిపై విరిగి పడింది. ఆ సమయంలో ఇంట్లో కుటుంబీకులు ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనలో పైకప్పు ధ్వంసం అయిందని, సరుకులు తడిసిపోయాయని బాధిత కుటుంబీకులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే మా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# బస్వాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి



**బంట్వారం, జూన్ 20 (జనంసాక్షి) :** బంట్వారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో తరచుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ స్రవంతి శివరాజ్ వికారాబాద్ విద్యుత్ డివిజనల్ అధికారి సంజీవులను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. విద్యుత్ సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆయన కోరారు. సర్పంచ్ స్రవంతి శివరాజ్ వికారాబాద్ విద్యుత్ డివిజనల్ అధికారి సంజీవులను కలిసి వినతిపత్రం అందజేశారు.

# ప్రయివేట్ స్కూళ్లలో ఫీజులు దోపిడీ చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోండి

## బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య




**మోమిన్‌పేట, జూన్ 20 (జనంసాక్షి) :** ప్రైవేట్ స్కూళ్ల లో ఫీజుల దోపిడీ చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్కూల్లో మౌలిక వసతులు కల్పించాలి : బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఎం ఈ ఓలకు వినతి పత్రం జంగయ్య అందజేశారు శనివారం మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి నర్సింలుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బి.ఆర్.ఎస్.పి కమిటీ ఆరోపించింది. వికారాబాద్ నియోజకవర్గం లోని మండలల విద్యాధికారి కార్యాలయంలో బి ఆర్ ఎస్ వి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద మధ్య తరగతి తల్లిదండ్రులపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఫీజుల భారం మోపుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు, ఇతర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో వికారాబాద్ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, ల్యాబ్‌లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిమాండ్లు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై తక్షణ తనిఖీలు చేసి, అధిక ఫీజులు నియంత్రించాలి. అదనంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి తల్లిదండ్రులకు ఇప్పించాలి. ప్రభుత్వ బడుల్లో వెంటనే మౌలిక వసతులు కల్పించాలి. మండల విద్యాధికారి తక్షణ చర్యలు తీసుకోనిచో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని బిఆర్ఎస్ వినాయకులు హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ చెలగాటమాడేందుకు వీల్లేదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, శోభన్, మహబూబ్ అలీ, క్రిష్ణ, అల్ హాజ్ మహమ్మద్ అబ్దుల్ జుబేర్, సందీప్ రాజు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్ నంబర్-1

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూన్ 20 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కానగర్--బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందంజలో నిలుస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఈ డివిజన్ ఆదర్శంగా మారిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం బీరప్పగడ్డ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి సుమారు రూ.67 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్కానగర్--బీరప్పగడ్డ డివిజన్‌కు నియోజకవర్గంలోనే అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టడం వల్లే ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలకు అవసరమైన సామాజిక వసతుల కల్పన లక్ష్యంగా పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.26.75 లక్షలతో శంకుస్థాపన చేయగా, శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కోసం రూ.16.50 లక్షలతో పనులను ప్రారంభించినట్లు చెప్పారు. అదేవిధంగా బాలాజీ ఎన్‌క్లేవ్‌లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.11 లక్షలతో శంకుస్థాపన చేయడంతో పాటు, రూ.10 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన నూతన పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలాజీ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, మహిళలు, కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమూల్యమైన ఆధ్యాత్మిక ఆరోగ్య సంపద యోగా

### డాక్టర్. శ్రీరామ్ వెంకటేష్



**సికింద్రాబాద్,జూన్20 (జనంసాక్షి) :** అమూల్యమైన ఆధ్యాత్మిక ఆరోగ్య సంపద యోగా అని బీజేపీ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్. శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.యోగా తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్య పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల కౌంట్ డౌన్ యోగా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన ఆధ్యాత్మిక,ఆరోగ్య సంపద యోగా అని పేర్కొన్నారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందవచ్చని, ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి వల్ల యోగ నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య మార్గదర్శకంగా మారిందని అన్నారు. ఒక భూమి--ఒక ఆరోగ్యం అనే సందేశంతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చిందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడు యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ -- ఆరోగ్యవంతమైన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ పిలుపునిచ్చారు. "ప్రతి ఇంట్లో యోగా -- ప్రతి వ్యక్తికి ఆరోగ్యం -- ప్రతి కుటుంబానికి ఆనందం" అనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు,బీజేపీ జాతీయ నాయకుడు డాక్టర్ కే.లక్ష్మణ్,మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొని యోగ ప్రాముఖ్యతను వివరించారు.

## పంచాయతీ కార్యదర్శికి వీడ్కోలు



**కేశంపేట, జూన్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామం నుండి బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్ కు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాల నుండి అవినాష్ గౌడ్ ప్రజలకు ఎన్నో సేవలను అందించారన్నారు. అవినాష్ గౌడ్ రాబోయే కాలంలో ఉన్నత పదవులు పొందాలలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్ తో పాటు నూతనంగా విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, నాయకులు నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లచ్చి రామ్ నాయక్, పోగుల నరేష్, నర్సింలు, గుత్తి చంద్రయ్య, కందన సంతోష శివయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య, గుత్తి శేఖర్, శంభుల శేఖర్ , చిట్టి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## కులవృత్తులను కాపాడకపోతే లక్షలాది కుటుంబాల జీవనోపాధికి ప్రమాదం

### ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి
### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్



**తాండూరు జూన్ 20(జనంసాక్షి)** రాష్ట్రంలో బీసీ కులాల సాంప్రదాయ వృత్తులు రోజురోజుకు కనుమరుగవుతుండడం అత్యంత ఆందోళనకరమని, వాటిని పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు మరియు తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి విమర్శించారు. ఎన్నికల సమయంలో బీసీల అభ్యున్నతి, వృత్తుల అభివృద్ధి, స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.మంగలి, చాకలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, వడ్డెర, స్వర్ణకారులు, దర్జీలు, ఉప్పర, బోయ,గౌడలు, నేతకారులు, కుర్మలు, మత్స్య కారులు, తదితర బీసీ వృత్తిదారులు ఆధునిక యుగంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, వారి వృత్తులను ఆధునికీకరించే దిశగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించకపోవడం అత్యంత బాధాకరమన్నారు.బీసీల అభివృద్ధి అంటే కేవలం సంక్షేమ పథకాల ప్రకటనలు చేయడం కాదని, సాంప్రదాయ వృత్తులకు ఆధునిక సాంకేతికతను అందించడం, తక్కువ వడ్డీ రుణాలు, ఆధునిక పనిముట్లు, ఉచిత నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో ప్రాధాన్యత, ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు వంటి చర్యలు చేపట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బీసీ వృత్తిదారులు వెన్నెముకగా నిలుస్తున్నప్పటికీ, వారి జీవనోపాధిని రక్షించే విషయంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, అదే బీసీల జీవనోపాధిని కాపాడే నిర్ణయాలను ఆలస్యం చేయడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ సాంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ప్రత్యేక విధానాన్ని ప్రకటించి, ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లాలో బీసీ వృత్తిదారుల అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.

# శ్రద్ధగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### సర్పంచ్ లంకాల సురేష్ రెడ్డి




**కేశంపేట, జూన్ 20 (జనంసాక్షి) :** విద్యార్థులు శ్రద్ధగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సర్పంచ్ లంకాల సురేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్వాల , తులవాని గడ్డ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన కుమారుడు శ్రేయన్ రెడ్డి జ్ఞాపకార్థం పుస్తకాలు స్కూల్ బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. అనంతరం న్యూ డాన్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేసిన ఫౌండేషన్ సభ్యులను సర్పంచ్ సురేష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి మల్లేష్ , పంచాయితీ కార్యదర్శి నదీమ్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఫౌండేషన్ ప్రతినిధులు ఆంజనేయ ప్రసాద్, శ్రీనివాస్, బాల కుమార్, సాయి సుధాకర్, చంద్రశేఖర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంస్కృతి స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**చేవెళ్ల, జూన్ 20 (జనంసాక్షి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్కృతి స్కూల్‌లో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జూన్ 21 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే విద్యార్థులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెల్లని దుస్తులు ధరించి ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో వివిధ యోగాసనాలు, శ్వాస సంబంధిత వ్యాయామాలు చేశారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని, విద్యార్థులు తమ నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకునేలా ప్రేరణ పొందారని పాఠశాల కరస్పాండెంట్ ఎ.శశిపాల్ రెడ్డి, పాఠశాల పిన్సిపల్ రెహానా తెలిపారు.

## గ్రామీణ గర్భిణీ స్త్రీలకు అవసరమైన సేవలు అందించేందుకు ఫౌండేషన్ చేయూత



**యాలాల, జూన్ 20(జనంసాక్షి)** మండలం పరిధిలోని హాజీపూర్ గ్రామాలలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు "మాతృక శక్తి శ్రీమంతం కానుక" కిట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల విజయలక్ష్మి స్వయంగా ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని గర్భిణీ మహిళలకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ విజయక్క మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలకు చీరలు,గాజులు,పోషకాహార వస్తువులు అవసరమైన ఇతర సామగ్రిని అందించడం ద్వారా వారికి అండగా నిలవడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. సమాజంలో ఆడపిల్ల పెళ్లి తర్వాత జరిగే శ్రీమంతం ఒక ప్రత్యేకమైన పండుగ అని, మాతృత్వ సమయంలో మహిళలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మాజీ జిల్లా కోషన్స్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, దిలీప్ కుమార్,క్రాంతి,అనిల్ ,జగదీష్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామానికి బస్సు నడపాలని వినతి




**కేశంపేట, జూన్ 20 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని పుట్టొని గూడ గ్రామం నుండి షాద్ నగర్ పట్టణానికి చదువుకోవడానికి వెళ్లే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సును నడపాలని గ్రామ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శంకర్ బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. భాస్కర్ నాయక్ , జంగ లింగం, పట్నం రాజు, పెద్దిని కృష్ణయ్య పాల్గొన్నారు.

# హయత్‌నగర్ కోర్టులో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**హయత్‌నగర్, జూన్ 21 (జనంసాక్షి)**




11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకుని హయత్‌నగర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో హయత్‌నగర్ జూనియర్ సివిల్ కోర్టు, 14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ హాజరై, యోగాసనాలు, ప్రాణా యామం, సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక సిరిసిల్లా మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ఒత్తిడులను జయించి ప్రశాంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పర్వీన్ బేగం మాట్లాడుతూ యోగాను కష్టంగా కాకుండా ఇష్టంగా ఆచరిస్తే మంచి ఫలితాలు సాధించవ చ్చని పేర్కొన్నారు. భావన శ్రీనివాస్ మాట్లాడు తూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకుని సుదీర్ఘకాలం ఆరోగ్య వంతమైన జీవితం గడప వచ్చన్నారు. ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం సంద ర్భంగా యోగా శిక్షణతో పాటు సులభమైన ఆరోగ్య చిట్కాలు, ఆహార నియమాలు, సమయ నిర్వహణ, సంతోషకర జీవనశైలిపై అవగాహన కల్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఏపీపీ నారని రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె లింగం గౌడ్, కార్యదర్శి ఎ. రామ్మోహన్, పలువురు న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొని యోగ సాధన చేశారు. యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న భావన శ్రీనివాస్‌కు బార్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో ప్రతి ఒక్కరూ పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలి

## సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు

**యాలాల, జూన్ 20 (జనంసాక్షి)** దేవనూర్ గ్రామంలో ప్రతి ఒక్కరు పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలని సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దేవనూర్‌లో 1వ తరగతి విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మాట్లాడుతూ విద్యే మన పిల్లలకు నిజమైన ఆస్తి అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి పంచాయతీ నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. తల్లిదండ్రులు రోజూ పిల్లలను బడికి పంపించాలని పిలుపునిచ్చారు. ,ప్రధానోపాధ్యాయుడు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు, ఉప సర్పంచ్ మాధవి, ఎఎంసీ ఛైర్మన్ సుమిత్ర రాజేందర్, గ్రామ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ఉపాధ్యాయ బృందం, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా మల్గారి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 20 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య మల్లారెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. మల్గారి మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధి కోసం, భక్తుల సౌకర్యార్థం కోసం రూ.1,21,000/- విరాళంగా అలయకమిటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మాజీ సర్పంచ్ కౌన్సిలర్ శైలజాఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూధన్ గుప్తా, గిరిధర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, లియాకత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్మణ్‌కు హౌస్ కమిటీ చైర్మన్ పదవి దక్కడం అభినందనీయం

## క్యానం రాజ్యలక్ష్మి

**మల్కాజిగిరి జూన్ 20(జనంసాక్షి) :** రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, డా. కె. లక్ష్మణ్‌ను వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డా. కె. లక్ష్మణ్‌కు



లభించిన ఈ ప్రతిష్టాత్మక బాధ్యత ఆయన సుదీర్ఘ ప్రజాసేవ, సమర్థవంతమైన నాయకత్వం, జాతీయ భావజాలం మరియు పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావానికి దక్కిన నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు, సామాన్య ప్రజల సాధికారతకు డా. కె. లక్ష్మణ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె కొనియాడారు. ఆయన రాజకీయ ప్రయాణం దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత బాధ్యతలు నిర్వర్తిస్తూ, ప్రజాసేవలో ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# దేశవ్యాప్తంగా మెరిసిన కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు హాస్పిటల్

## ఆరోగ్య సేవల్లోనే కాదు.. పర్యావరణ పరిరక్షణలోనూ రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ ముందంజ

## గవర్నర్ సమక్షంలో రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌కు ఘన సత్కారం

**కూకట్‌పల్లి జూన్ 20 (జనంసాక్షి) :** కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక హెల్త్‌కేర్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్‌లో ఆసుపత్రికి 'బెస్ట్ పొల్యూషన్ కంట్రోల్ అవార్డు' లభించింది. ఈ పురస్కారాన్ని ఆసుపత్రి సీఈఓ డా. ఎన్. యోబు అందుకున్నారు. కాలుష్య నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, హరిత ఆరోగ్య సేవల అమలులో రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ అనుసరిస్తున్న ఉన్నత ప్రమాణాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అవార్డు ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, నర్సింగ్ మరియు సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని, భవిష్యత్తులోనూ నాణ్యమైన వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తామని సీఈఓ డా. ఎన్. యోబు తెలిపారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ మోసాలే

## చేవెళ్ళలో బిఆర్ఎస్ నేతల తీవ్ర అగ్రహం

**చేవెళ్ళ, జూలై 20 (జనంసాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ మోసాలేనని, వర్షాకాలం వచ్చినా రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయడంతో పూర్తిగా విఫల మైందని తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ అన్నారు. చేవెళ్ళ మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోల్ల కృష్ణారెడ్డి, చేవెళ్ళ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలై రైతులు పొలాల్లోకి వెళ్తుంటే, ప్రభుత్వం మాత్రం క్షేత్రస్థాయిని వదిలేసి 'యూరియా బుకింగ్ యాప్' అంటూ కొత్త నాటకాలకు తెరలేపిందని విమర్శించారు. సాధారణ రైతులకు యూరియా బుకింగ్ చేసుకోవడం పెను భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ విధానాల పేరుతో కాలయాపన చేయకుండా, రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా నేరుగా యూరియా, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఎకరాకు రూ.15,000/- ఇస్తామన్న 'రైతు భరోసా' పెట్టుబడి సాయం ఇంతవరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదని గుర్తుచేశారు. అంతరం దేశమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ..కౌలు రైతులకు ఏడాదికి రూ.15,000/- ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా వారిని గుర్తించే ప్రక్రియను కూడా ప్రారంభించకపోవడం కౌలు రైతులను వంచించడమేనని విమర్శించారు. చేవెళ్ళ నియోజక వర్గం లో ప్రతీ గ్రామంలో విత్తనాల కొరత వేధిస్తోందని, అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి కల్తీ విత్తనాలను అరికట్టి, రైతులకు అవసరమైన సబ్సిడీ విత్తనాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ మండల అధ్యక్షుడు పెదోళ్ళ ప్రభాకర్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, నాయకులు తలారి యాదయ్య, గోపాల్, కృష్ణ, బేగరి నర్సింలు, వంగ శ్రీధర్గో రెడ్డి, నె కరుణాకర్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, మిట్ట వెంకట్ రంగారెడ్డి, సుదర్శన్, రాంప్రసాద్, వెంకటేష్, మాధవ్ రెడ్డి,ఉపేందర్ పృథ్వి, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడి దారుణం

- వైద్యులపై దాడులు సహించం
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి డాక్టర్ అశోక్ కుమార్



**బోడుప్పల్-జూన్ 20 (జనం సాక్షి):** తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన ఓ రోగి కుటుంబ సభ్యులు వైద్యులు,ఆసుపత్రి సిబ్బందిపై దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రోగులకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న కాకతీయ ఆస్పత్రిపై జరిగిన దాడిని ఉప్పల్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రులు, వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు చేయడం సమాజానికి మంచిది కాదని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిన వివరాల ప్రకారం ఆర్.వెంకట్ రెడ్డి (67) జూన్ 3న రాత్రి అపస్మారక స్థితిలో శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులతో ఆసుపత్రి అత్యవసర విభాగానికి తరలించబడ్డారు. చేరే సమయానికి ఆయన రక్తపోటు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉండగా ఆక్సిజన్ శాతం కూడా చాలా తక్కువగా నమోదైంది.రోగి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే వెంటిలేటర్‌పై ఉంచి ఐసీయూకి తరలించారు.నిమోనియాతో కూడిన సెప్టిక్ షాక్, బహుళ అవయవాల వైఫల్యం తీవ్రమైన డీహైడ్రేషన్, వడదెబ్బ గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులపై దాడులు చేయడం బాధాకరమని అన్నారు.కాకతీయ హస్పిటల్ లో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలని హింసాత్మక చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

ఆస్పత్రుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాకతీయ హస్పిటల్ పై దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రోగి మరణం తర్వాత ఆసుపత్రి బకాయిల చెల్లింపుల విషయంలో వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా కొందరు బంధువులు వారి అనుచరులు ఆసుపత్రి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి మహిళా సిబ్బందిని నెట్టివేయడంతో పాటు ఐసీయూ ద్వారాన్ని ధ్వంసం చేసి మృతదేహాన్ని బలవంతంగా తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి.అడ్డుకొస్తే చంపేస్తామని బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది.వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై ఇటువంటి దాడులు ఆందోళనకరమని, ఆసుపత్రుల్లో భద్రతను పెంచడంతో పాటు దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, పోలీసు శాఖను ఆసుపత్రి యాజమాన్యం కోరింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి. ప్రసాద్,సభ్యులు డాక్టర్ వేణుగోపాల్ రావు,డాక్టర్ మహేష్ రెడ్డి,డాక్టర్ మాధవి,కాకతీయ ఆస్పత్రి సీఈవో టి. హరిప్రసాద్,డాక్టర్ సతీష్,డాక్టర్ సంతోష్,కాకతీయ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నాడు

**మహేశ్వరం, జూన్ 20 (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోసపెడుతున్నాడన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు.ఎరువుల కోసం రైతులు గోస పడుతున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి రైతుల బాధ్యత తెలియదన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇస్తానన్న హామీలను తుంగలో తొక్కారన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు కోతలు పెడుతుందన్నారు. రైతును రాజును చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ, రైతుబంధు సకాలంలో లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వేసేవారన్నారు.కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ హయంలోనే పూర్తి చేశారన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ పంట భీమా,రైతు భీమా పథకాల గురించి ఆలోచన చేయలేదన్నారు.రేవంత్ రెడ్డికి పరిపాలన చేతగాక మాజీ సీఎం కేసీఆర్ ను తిడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్,వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలకమర్రి నర్సింహ,మండల అధ్యక్షుడు రాజు నాయక్,నాయకులు అంబయ్య యాదవ్, కర్రోల్ల చంద్రయ్య ముదిరాజు,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విషసర్పాన్ని పట్టుకుని విన్యాసం కాటు వేసిన పాము వ్యక్తి మృతి

**చేవెళ్ల, జూన్ 20 (జనంసాక్షి)** చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల్ గ్రామ రెవెన్యూ పరిధిలో విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ అత్తాపూర్ ప్రాంతానికి చెందిన యువ వ్యాపారవేత్త నవాబ్ సయ్యద్ ఖుమైజ్ ముహిద్దీన్ హుస్సేని (30) పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హుస్సేని తన స్నేహితులతో కలిసి ముడిమ్యాల్ సమీపంలోని ఓ ఫాంహౌస్లో ఉన్నారు. ఈ సందర్భంగా అక్కడ కనిపించిన చిన్న విషసర్పాన్ని (పామును) చేతితో పట్టుకుని సరదాగా స్నేహితులను భయపెట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పాము అతని కుడిచేతి బొటనవేలిని కాటేసింది. స్నేహితులు అప్రమత్తం చేసినప్పటికీ మొదట అతను పరిస్థితిని పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. కొద్దిసేపటికే అస్వస్థతకు గురికావడంతో వెంటనే దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు సరదాగా చేసిన వీడియో సోషల్ మీడియాలో కూడా వైరల్ గా మారింది. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన మౌలిక వసతులు




**చేవెళ్ల, జూన్ 20 (జనంసాక్షి)** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా రౌండ్ టేబుల్ ఇండియా 134 నిర్వహించడం అభినందనీయమని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిష్యత్ బాలికల పాఠశాలలో రౌండ్ టేబుల్ ఇండియా 134 ఆధ్వర్యంలో స్కూల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు నిర్వహకులు నూతనంగా నిర్మించిన 14 గదులను శనివారం నిర్వహకులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో రౌండ్ టేబుల్ ఇండియా 134 నిర్వహకులు భవనం నిర్మించడం సంతోషకరమన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా జాతీయ వ్యాప్తంగా చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం చేవెళ్లలో చేపట్టడం గొప్పవిషయమన్నారు. నూతనంగా నిర్మించిన క్లాస్ రూమ్ లు, మౌలిక వసతులను విద్యార్థులకు మరింత ఉత్సాహన్ని ఇస్తుందన్నారు. గత కొంతకాలంగా గదుల కొరతతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఈ కొత్త భవనం ఎంతో ఊరటనిస్తాయన్నారు. సురక్షితమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవడానికి ఇవి ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు భాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. అంతకు ముందు రౌండ్ టేబుల్ ఇండియా 134 వైస్ చైర్మన్ సచిన్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్నారు. విద్యార్థులకు మౌలిక కొరత కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో రౌండ్ టేబుల్ ఇండియా నిరంతరం శ్రమిస్తోందన్నారు. ఫ్రీడమ్ త్రూ ఎడ్యుకేషన్ కింద పూర్తి పారదర్శకతతో ప్రతి రూపాయి నేరుగా పిల్లల భవిష్యత్తు కోసం వినియోగించేలా ఈ ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు. 0% అడ్మిన్ ఖర్చులతో ప్రతి రూపాయి నేరుగా పిల్లల భవిష్యత్తు కోసం వినియోగించేలా ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశామన్నారు. నూతన వసతులు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని, నేర్చుకునే శ్రద్ధను పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగి రెడ్డి, కళ్యాణి యాదగిరి, తాళ్ళపల్లి నర్సింలు, మద్దెల శ్రీనివాస్, మానిషా అనంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గుడిమాల్కపూర్ మాజీ డైర్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, హైదరాబాద్ ఏరియా రౌండ్ టేబుల్ 134 చైర్మన్ స్మిత్ కడాకియా, వైస్ చైర్మన్ వివేక్ సచిన్ మెతుకు, సెక్రటరీ కృష్ణ అగర్వాల్, కునాల్ అగర్వాల్, ట్రెజర్ వికాస్ పామును గుల్లా, కునాల్ అగర్వాల్, ప్రాజెక్టు కన్వీనర్ వివేక్ సచిన్ మెతుకు, నాయకులు పాండుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీ



**తలకొండపల్లి జూన్ 20(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన యూరియా బుకింగ్ విధానంలో యాఫ్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ పీఏసీఎస్ గోదాం వద్ద యూరియా20:20,డీఏపి ఎరువులను పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి అధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు.రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడంతో పాటు, బుకింగ్ చేసిన రైతులకు వేగవంతంగా సరఫరా చేస్తున్నామన్నమని పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి తెలిపారు.రైతులందరూ యూరియా యాఫ్ ద్వారా సకాలంలో ఎరువులను పొందాలని కోరారు.ఎరువులు పక్కదారి పోకుండా రాష్ట్ర ప్రభుత్వం యాఫ్ ద్వారా ఎరువులను పొందే విధంగా రుపొందించడం జరిగిందని తెలిపారు.అనంతరం రైతులు పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డిని,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి మరియు సింగిల్ విండో డైరెక్టర్ శివగల్ల యాదమ్మ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ ప్రతాప్ రెడ్డి,ఎఈఓ శైలజ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ సర్పంచులు శంకర్ నాయక్, లట్టుపల్లి జగ్గారెడ్డి, జి.రాములు,మాజీ ఎంపీటీసి జోగు, రమేష్, బర్ల చెన్నయ్య,అమృత లింగం,ఎండి మబ్బుల్ వార్డు సభ్యులు ఎండి వాజీద్,సాకలి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం

**ముషీరాబాద్, జూన్ 20 (జనం సాక్షి):** ఏ రాజకీయ నేపథ్యం లేకుండానే, సామాన్య ప్రజల సమస్యల కోసం పోరాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పాటైందని, ఢిల్లీలో ప్రజలకు తాగునీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఆ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమ సుదర్శన్ జిల్లోజుల ఆధ్వర్యంలో జనత చైతన్య సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్, దిడ్డి సుధాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ.. ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై పోరాడారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత నీటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం అమలవుతున్న కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా ఢిల్లీ నమూనాను అనుసరించి అమలవుతున్నాయని ఆరోపించారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చే నిధులతో అమలవుతున్న పథకాలను వ్యక్తిగత ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు.



బాటసింగారం ప్రాంతాల్లో ఆసుపత్రులు, విద్యా సదుపాయాలు తగిన స్థాయిలో లేవని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనను "బుల్డోజర్ రాజ్"గా అభివర్ణించిన వారు, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పాలన సాగుతోందని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశం ఇస్తే నాణ్యమైన విద్య, వైద్యం, ఉచిత నీరు, ఉచిత విద్యుత్ వంటి సేవలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. సభకు హాజరైన ప్రజల్ని వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బుర్ర రామ గౌడ్, అన్సారి, మహమ్మద్ సోహెల్, సయ్యద్ హైదర్, జావేద్, షరీఫ్, రాజు లతోపాటుగా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యా సహకారానికి పునాది వేస్తున్న పల్లవి ఇంజినీరింగ్ కళాశాల

## సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ (అమెరికా) ప్రతినిధులతో సుదీర్ఘ పరస్పర చర్చలు

**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 20(జనంసాక్షి):**

అంతర్జాతీయ స్థాయిలో విద్యా అవకాశాలను విస్తరించే దిశగా పల్లవి ఇంజినీరింగ్ కళాశాల మరో ముందడుగు వేసింది. అమెరికాలోని ప్రతిష్టాత్మక సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ప్రతినిధులు శనివారం యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు గ్రామంలో ఉన్న పల్లవి ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించి, ఇరు విద్యాసంస్థల మధ్య భవిష్యత్ విద్యా సహకార అవకాశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్‌కు చెందిన అసోసియేట్ డీన్ ఆఫ్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ మిషెల్ స్టీవెన్, ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ స్పెషలిస్ట్ ధర్మతేజ్ దేవపూజలతో పాటు కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాల కల్పన, అంతర్జాతీయ ప్రోగ్రెషన్ మార్గాలు, పరిశోధన సహకారం, విద్యార్థులు మరియు అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, హ్యాండ్స్-ఆన్ ప్రాజెక్టులు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ప్రతినిధులు పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలోని వివిధ విభాగాల ప్రయోగశాలలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, పరిశోధనా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై వారి విద్యా ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా ఆసక్తుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పల్లవి ఇంజినీరింగ్ కళాశాల అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్యను ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల అంకితభావం, పరిశోధనకు అనుకూలమైన విద్యా వాతావరణం తమను ఎంతో ఆకట్టుకుందని ర్కొన్నారు. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందించేందుకు కళాశాల చేస్తున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ఇరు విద్యాసంస్థలు తమ విద్యా నివేదికలు, కరిక్యులం వివరాలు, అకడమిక్ విధానాలను పరస్పరం పంచుకున్నాయి. కరిక్యులం ఎక్స్ఛేంజ్, జాయింట్ రీసెర్చ్ ప్రాజెక్టులు, ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, విద్యార్థుల గ్లోబల్ మొబిలిటీ వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు



సానుకూల చర్చలు జరిగాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అవకాశాలను కల్పించేందుకు ఇటువంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఈ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేసి, పరస్పర ప్రయోజనకరమైన కార్యక్రమాలను అమలు చేసే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పల్లవి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె.బి.వి. సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. ప్రశాంత్ కుమార్, మేనేజ్‌మెంట్ ప్రతినిధి బీరెల్లి కమలాకర్ రావు, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎ. సాయి హరీష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్‌కు డిమాండ్

### భారీసంఖ్యలో దరఖాస్తులు

**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** మండలంలో రేషన్ డీలర్ ఖాళీలు ఏర్పడాయి దీనికి పీజీ లు చదివిన వ్యక్తులు పోటీపడుతున్నారు ఇంత చదివిన పైరవిగాలదే పై చేయి అనట్లుగా మారింది. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి రెండు గ్రామాలలో డీలర్ ఖాళీలు ఏర్పడాయి పిజీలు చదివిన నిరుద్యోగులు దరఖాస్తు పెట్టుకున్నారు ఇంత చదివి కూడా డీలర్ పోస్ట్ కు దరఖాస్తు చేస్తున్నారంటే నిరుద్యోగిత ఎంత పెరిగిందో అర్థం చేస్కోవచ్చు ఈ నిరుద్యోగులకు దక్కుతుందోలేదో కానీ పైరవిగాలకు మాత్రం పక్క అన్ని పలువురు పేర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గర ఎవరు పైరవి చేస్తే వాళ్లదే అనట్లుగా మారింది అని స్థానికులు వాపోయారు.

# సర్ సర్వేకు సహకరించాలి

### తహశీల్దార్ షాహిదా బేగం




**బషీరాబాద్, జూన్ 20 (జనం సాక్షి);** సర్ 2026 సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ షాహిదా బేగం వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ సర్వేలో భాగంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 25వ తేదీ నుండి బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**హయత్ నగర్, జూన్ 20 (జనం సాక్షి)**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం, జాతీయ సేవా పథకం( ఎన్ ఎస్ ఎస్), ఎన్ సి సి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇందిరా మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు నిత్య యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని పూర్తిగా కాపాడుకోవచ్చునని సూచించారు. గణిత అధ్యాపకుడు యోగా సాధకుడు ఎన్.నరసింహ వివిధ రకాల యోగ ఆసనాలను వేయించి వాటి యొక్క ఉపయోగాలను వివరించాడు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.కే.అనిత గైడెడ్ మెడిటేషన్, ప్రాణాయామం, మొదలైన వాటిని వివరిస్తూ వాటిని అభ్యసన చేయించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా.బి.నరసింహ, ఐ క్యు ఏసి కో ఆర్డినేటర్ డా.డి.మధు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ.యాదగిరి రెడ్డి, డా. ఎస్.శారదా దేవి, లైబ్రేరియన్ డా.ఎ దుర్గాప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు వెంటనే అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలి



**నిజాంపేట్ జూన్ 20( జనం సాక్షి) :** ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తశీ చేయడంవల్ల కేవలం అధికారుల తో పాటు ప్రతిపక్ష, అధికార నాయకుల చేతుల్లోకి వెళ్లిందని ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు వెంటనే ఆపిల్ పిటిషన్లు చేయాలని ఆకుల సతీష్ తెలిపారు. ఈ మేరకు శనివారం బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, బాచుపల్లి మండల పరిధిలోని సుమారు 26 ఎకరాల ప్రభుత్వ భూములను రక్షించేందుకు తక్షణమే హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకెళితే నిజాంపేట్ గ్రామ సర్వే నెం. 325లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన ఎల్ ఆర్ నెంబర్ బి /361/2019 కేసులో హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్లు . 10920, 11110 ఢ 11897 ఆఫ్ 2020లో వెలువరించిన తీర్పుపై వెంటనే అప్పీల్ దాఖలు చేయాలని కోరారు. అదేవిధంగా నిజాంపేట్ గ్రామ సర్వే నెం. 233/23, 233/24, 233/25 ఢ 233/26లోని సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన ప్రొసీడింగ్స్ నెంబర్ ఏ /1741/2008, డబ్ల్యూ పి నంబర్ .3586 ఆఫ్ 2014 శ్రీ, డబ్ల్యూ ఏ ఎస్ ఆర్ నెంబర్ .191822 శీట 2014 కేసులలో ప్రభుత్వ హక్కులను పరిరక్షించేందుకు తక్షణ న్యాయపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బాచుపల్లి గ్రామ సర్వే నెం. 454లోని ప్రభుత్వ భూమి, చెరువు కట్ట బఫర్ ప్రాంత ఆక్రమణ అక్రమ రహదారి నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. హైకోర్టు తీర్పులు వెలువడి ఐదు నెలలు గడిచినా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్, ఈశ్వర్ రెడ్డి, చందు, రంగనాయకులు, ఎల్ల స్వామి, అనుమయ్య, నరోతం రెడ్డి, కవిత రెడ్డి, సాయి నగర్ కృష్ణ, పీబీ శ్రీనివాస్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్ జూన్ 20(జనంసాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కాల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన విస్లావత్ తులసి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి నూతన ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజాపాలన ప్రభుత్వంలో పేద ప్రజల కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎన్నో ఏళు ్లగా పేదలు పాత ఇళ్లు,గుడిసెలు,రేకుల షెడ్లలోనే కాలం వెళ్లదీస్తూ వచ్చారని,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ 5,లక్షలతో సొంతింటిని నిర్మించి ఇవ్వడంపై పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.దశల వారిగా ఇళ్లు లేని ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని గుడిసెలేలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పరిపా లనలో నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికి పేదలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే సన్నబియ్యం పంపిణీతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతోందన్నారు. ఇప్పటికే సుమారు 3,500 ఇళ్ళ నిర్మాణం చివరి దశకు చేరుకోగా, రెండో విడతలో మరో 2500 ఇళ్ల,ను ఈ నెలాఖరులోగా మంజూరు చేస్తామని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంత గృహం అందించడం ప్రజా ప్రభుత్వ సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా,మండల అధ్యక్షులు బిచ్యనాయక్, సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, ఉపసర్పంచ్ హీరా సింగ్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటేష్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కౌకూర్ శ్మశానవాటిక అభివృద్ధిపై జీహెచ్ఎంసీ దృష్టి

- **జోనల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన.. ఆధునికీకరణకు ప్రతిపాదనలు**



**అల్వాల్, జూన్ 20 (జనంసాక్షి):** కౌకూర్ హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు వేగం చేకూరే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఏఎస్) శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఎంఎంసీ ఇంజనీర్ డి.ఈ. మాధవాచారితో కలిసి శ్మశానవాటికను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ శ్మశానవాటిక చారిత్రక ప్రాధాన్యాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్రిటిష్ పాలనకు పూర్వం నుంచే వినియోగంలో ఉన్న ఈ శ్మశానవాటికకు సరైన మౌలిక వసతులు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కౌకూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ శ్మశానవాటికలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో అంత్యక్రియల కోసం అనేక కుటుంబాలు ఆల్వాల్ ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్మశానవాటికను ఆధునిక మోడల్ క్రిమేటోరియంగా అభివృద్ధి చేయాలని కోరారు. రెండు వేచిచూసే షెడ్లు, అస్తికల గది, పూజా కార్యక్రమాల కోసం ప్రత్యేక షెడ్, నిరంతర నీటి సరఫరా, హైమాస్ట్ ఎల్ఈడీ దీపాలు, అంతర్గత సీసీ రహదారులు, మరుగుదొడ్లు, పార్కింగ్, కూర్చునే ఏర్పాట్లు, ప్రహరీ గోడ బలోపేతం, డ్రైనేజీ, భద్రతా ఏర్పాట్లు, వ్యర్థాల నిర్వహణ, సూచిక బోర్డులు, సుందరీకరణ, ల్యాండ్‌స్కేపింగ్ వంటి సదుపాయాలను కల్పించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కూడా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చారిత్రక వారసత్వాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా శ్మశానవాటికను సమగ్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలనలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు శ్రీనివాస్ యాదవ్, బాల్‌రెడ్డి, శివరాజ్, గోమారం అంజిరెడ్డి, అల్లి మల్లేష్, అల్లి పండు, ఆసిఫుల్లా ఖాన్, శ్రవణ్ గౌడ్, రాజేష్, శ్రీశైలం, కౌశల్ యాదవ్, కిష్టయ్య, సామల రాంరెడ్డి, కుసుగుండ్ల శ్రీనివాస్ రెడ్డి, బ్యాగర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారం

- **ప్రభుత్వ విద్యాలయాల బలోపేతం కొరకు ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం...**
- **తలకొండపల్లి ఎంపీడీవో సీతారామమ్మ**
- **ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి**



**తలకొండపల్లి జూన్20(జనంసాక్షి):**
ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మనో ధైర్యాన్ని కల్పించేందుకు ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తలకొండపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ ద్వారా భరోసా కల్పించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు రూ,2500 ప్రతి విద్యార్థికి నగదు పురస్కారాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో సీతారామమ్మ,మండల విద్యాధికారి చాంప్లా నాయక్,డిప్యూటీ తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ మాట్లాడారు.ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రోత్సాహకాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు.చదువు ద్వారా మాత్రమే పేదరికం, అసమానతలు,రూపుమాపడానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ విద్యాలయాలు బలోపేతం చేస్తే,పేద విద్యార్థులకు సహాయం అందించడం ద్వారా మట్టిలో మాణిక్యాలు వెలికి తీసినట్లు అవుతుంది అన్నారు.ఈ మధ్యకాలంలో వెలువడిన 10వ తరగతి ఫలితాలలో గట్టుఇప్పలపల్లి, తలకొండపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐఐటి బాసరలో సీట్లు సాధించడం మనందరికి గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమలో ఫౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతి,ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,స్కూల్ హెచ్ఎం ఝాన్సీ,కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కృష్ణకాంత్, ఫౌండేషన్ సభ్యులు శ్రీరామ్, రమేష్, యాదగిరి, నితిన్, శివ, మల్లేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధికారులు, నాయకులు అనిల్ కుమార్, డేవిడ్, కృష్ణ, వెంకటయ్య,టీచర్స్ అరవింద్, రాజశ్వర్ రెడ్డి, సాయితేజ, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.







# దీప్తి శ్రీనగర్ పార్కు స్థలాన్ని పరిరక్షించండి

### మియాపూర్ డిసికి కసిరెడ్డి ఫిర్యాదు

**శేరిలింగంపల్లి, జూన్ 20 (జనంసాక్షి) :** మియాపూర్ సర్కిల్ పరిధి శ్రీనగర్ లోని ప్రభుత్వ పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి పరిరక్షించాలని కోరుతూ జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన మియాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాసులు కలిసిన జనం కోసం కసిరెడ్డి పరిస్థితిని పూర్తిగా అవగతపరిచి తగిన సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేసినట్లు మీడియాకు తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ సొసైటీ కేటాయించిన పార్కు స్థలాన్ని కొంతమంది అక్రమార్కులు ఇప్పటికే దాదాపు వేయి గజాలు మింగేసి అక్కడ అక్రమ నిర్మాణాలను పూర్తి చేశారని, ఇదే విషయమై గతంలో తాము హైడ్రాకు సైతం వినతిని సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారులు చర్యలు చేపట్టని తరుణంలో ప్రత్యక్ష ప్రజా పోరాటానికి దిగడం జరుగుతుందని, వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి పార్కు స్థలాన్ని సొసైటీ ప్రయోజనాల కోసం పార్కుగా అభివృద్ధి పరచాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి

### జెడ్సి నారాయణ అమిత్



**శేరిలింగంపల్లి జూన్ 20 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా కీలకమైన ఆయుధమని, అలాంటి ఓటు యొక్క విలువను ఇనుమాడింప జేస్తూ అక్రమ ఓట్ల విషయంలో ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని శేరిలింగంపల్లి జెడ్సి, శేరిలింగంపల్లి జోన్ మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నారాయణ్ అమిత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ సర్కిల్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధికారులకు శనివారం నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధి అడ్డగుట్టలో ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు విషయాలపై వివరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సెషన్‌లో ఓటరు ధ్రువీకరణలో ఖచ్చితత్వం, ఎన్నికల జాబితాల సమర్థవంతమైన నిర్వహణ, క్షేత్రస్థాయి సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టిని సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మరియు సంబంధిత ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య సమాజ నిర్మాణం

- **విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం : డైరెక్టర్ సత్య శర్మ**
- **సిద్ధీస్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**




**హైదరాబాద్, జూన్ 20 (జనంసాక్షి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఆల్విన్ కాలనీ, చక్రధారి నగర్‌లో ఉన్న సిద్ధీస్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం యోగా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సిద్ధీస్ స్కూల్ డైరెక్టర్ సత్య శర్మ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యతో పాటు అకాడమిక్ రంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల గాజుల రామారంలో సిద్ధీస్ స్కూల్ నూతన శాఖను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు రోబోటిక్స్, క్యాంబ్రిడ్జ్ ఇంగ్లీష్, అంతర్జాతీయ కమ్యూనికేషన్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ల్యాబ్, టోఫెల్, జీఆర్ఈ వంటి అంతర్జాతీయ ఆంగ్ల పరీక్షలకు శిక్షణ, ఒలింపియాడ్ ఫౌండేషన్ కోచింగ్, ఐఐటీ ఫౌండేషన్ కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడమే సిద్ధీస్ స్కూల్ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి, యోగా ద్వారా ఆరోగ్య వంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రజలకు సందేశం అందించారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వైభవంగా ఫాదర్స్ డే, యోగా వేడుకలు

**శేరిలింగంపల్లి, జూన్ 20 (జనంసాక్షి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీరామ్ న గర్ 'బి-బ్లాక్' పరిధి శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో శనివారం యోగా దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు యోగా గురువులు యోగాసనాలు వేయించి యోగా చేయడం వలన కలిగే లాభాలను వివరించి తెలిపారు. సూర్య నమస్కారాల వలన శరీరంలో అంతర్గత మార్పులతో దృఢపడి ఎలాంటి జబ్బులు రాకుండా మనిషి దేహదారుఢ్యంతో తయారవుతారని ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ సుధా అన్నారు. అలాగే ఫాదర్స్ డేనుసైతం పురస్కరించుకొని ఫాదర్స్ డే కేవలం ఒక వేడుక మాత్రం కాదు. తండ్రులకు, తండ్రి లాంటి వ్యక్తులకు గౌరవాన్ని కృతజ్ఞతను తెలియజేయడానికి ఒక చక్కటి అవకాశం గా వారు అభివర్ణించారు. తండ్రులు తమ పిల్లలకు ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా వారికి ముఖ్యమైన విలువలు, క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం సవాళ్లను ఎదురుకునే సామర్థ్యాన్నికూడా



అలవర్చుకునేలా ప్రోత్సహిస్తూ నిరంతరం తోడ్పాటునందిస్తారని అన్నారు. ఈ క్రమంలో తండ్రుల సేవలను గుర్తు చేసుకొని కృతజ్ఞతలు తెలియజేయడానికి ఫాదర్స్ డేను ఒక అద్భుతమైన అవకాశంగా మనం భావించి తల్లిదండ్రులను దైవ సమానులుగా భావిస్తూ వారి కళలను, ఆశయాలను నిజం చేయడానికి ప్రతి విద్యార్థి, పిల్లలు కృషి చేయాలని ప్రిన్సిపల్ సుధా పిలుపునిచ్చారు.



## ఘనంగా గీత సత్సంగ్ సేవాసమితి సప్తదశ వార్షికోత్సవం

**తాండూరు జూన్ 20(జనంసాక్షి) :** పట్టణంలోనిఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో గీత సత్సంగ్ సేవాసమితి మరియు ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సప్తదశ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సత్సంగ్ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు కాకునూరి సూర్యనారాయణ మూర్తి, శివానంద స్వామి వారు పాల్గొని ప్రవచనాలు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట మురళీకృష్ణ, కార్యదర్శి కోట్రికె కిరణ్ కుమార్‌తో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, గీతా సత్సంగ్ సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సత్సంగ్‌లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలను శ్రద్ధగా ఆలకించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దాం

### చందానగర్ సర్పంచ్ మురళీకృష్ణాగౌడ్



**మొయినాబాద్, జూన్ 20, జనంసాక్షి:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం అందరం కృషి చేద్దాదమని చందానగర్ సర్పంచ్ మురళీకృష్ణాగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చెందానగర్ పాఠశాలను పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం అందరం కృషి చేసినప్పుడే ఆదర్శంగా ఉంటాయన్నారు. విద్యతోనే ఆర్థికాభివృద్ధి అని తెలిపారు. ప్రభుత్వం అన్ని రంగాలలో విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకులాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనలేకి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకోని మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలన్నారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు అందుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనం ఎంతో బాగుంటుందని అందుకే పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్టియూ అధ్యక్షులు ప్రవీణ్, పిఆర్టియూ మండల అధ్యక్షులు బందయ్య, ఆరియూపీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యాయులు సావిత్రిబాయి, జలీల్, సునీత, లక్ష్మయ్య, వంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు ఉపసంహరించుకోవాలి :లెఫ్ట్ పార్టీలు

### నిరసన కార్యక్రమాలకు లెఫ్ట్ పార్టీల పిలుపు

**ముషీరాబాద్, జూన్ 20 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని అమెరికన్ కాన్సులేట్ వద్ద ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ పేరుతో "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పెట్టాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయంపట్ల లెఫ్ట్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాయి. సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి నేడు అమెరికా ప్రజల మీద యుద్ధాలను రుద్దుతున్నదనీ, ప్రపంచ ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నదనీ, మనదేశం మీద ట్రంప్ ఆంక్షలు దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సహకారం తోడవటంతో దేశం నష్టపోతుందన్నారు. రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 22వ తేదీన బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవన్‌రాం విగ్రహం నుండి ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే నిరసన ప్రదర్శనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని లెఫ్ట్ పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## దండుమైలారం జెడ్‌పీహెచ్‌ఎస్‌లో ఘనంగా 'తపస్' సభ్యత్వ నమోదు కార్యక్రమం

### ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారమే 'తపస్' లక్ష్యం జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్

ఇబ్రహీంపట్నం, జూన్ 20(జనం సాక్షి ) ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్ శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ్ హాజరై, పాఠశాల ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేశారు.ఈ సందర్భంగా పూజరి రమేశ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల రక్షణకు తపస్ సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. విద్యావ్యవస్థ బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని, ప్రతి ఒక్కరూ సంఘంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల మహిళా కన్వీనర్ నివేదిత, మండల బాధ్యులు వెంకట రమణ, సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేదగిరిగుట్టపై శిలాఫలకాల ధ్వంసం

### డబ్బులు వసూలు చేయడం శిలాఫలకాలు ధ్వంసం చేయడం

**జిల్లెడు చౌదరి గూడ (జనంసాక్షి) :** శిలాఫలకాలపై పేర్లు పెట్టుకోవడంలో పోటీ పడతారు లక్షల్లో డబ్బులు వసూలు చేసి శిలాఫలకాలు ఏర్పాటు చేస్తారు వాటిని కాపాడు కోవడానికి రానప్పుడు పెట్టడం ఎందుకనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి లాల్ పహాడ్ వేదగిరి గుట్ట పై శిలా పలకలు ధ్వంసమై ఉన్నాయి వాటి విలువ నేడు కనరాకుండా పోతున్నాయి డబ్బులు వసూలు చేసి కార్యక్రమాలు చేస్తూ శిలాఫలకాలపై పేర్లు పెట్టుకుంటారు అలాంటి శిలాఫలకాలు నేడు నేలకేసి పగలగొట్టారు అక్కడికి వచ్చే భక్తులు శిలా పలకలు ధ్వంసం చేయడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.





## గత 40 సంవత్సరాలుగా ఉన్న చర్చి పక్కన ఖాళీ స్థలంలో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు విరమించుకోవాలి

### మోమిన్ పేట తహసిల్దార్ కు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు వినతి పత్రం

### రాళ్ల గుడుపల్లి గ్రామస్తుల ఆవేదన

**మోమిన్ పేట జూన్ 20( జనం సాక్షి) :** గత 40 సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచిగా ఉన్న ర్యాగ శివయ్య గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పెద్ద కుప్పలు ఉండడంతో వీటిని తొలగించి దళితులకు చర్చి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించారని చర్చి నిర్మించిన స్థలంలో ప్రభుత్వ కార్యాలయం కాకుండా వేరే స్థలంలో నిర్మించాలని రాళ్ల గుడిపల్లి గ్రామస్తులు మోమిన్ పేట తహసిల్దార్ మునీరుద్దీన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు వేడుకున్నారు, గ్రామంలో చర్చి స్థలం పక్కన పెళ్లిళ్లు శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా అట్టి స్థలాన్ని దళితులందరూ వాడుకుంటున్నారని, గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మహిపాల్ , అతనితోపాటు కొందరు పెత్తందారులు కొమ్మక్కై దళితులను చర్చి స్థలాన్ని కబ్జ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని రాళ్ల గూడపల్లి దళితులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ వాహనాలు కట్టడానికి గ్రామంలో చాలా స్థలం ఉందని మరి ఎక్కడైనా ప్రభుత్వ స్థలం కట్టుకొండని వారు సూచించారు గ్రామంలో అరాచకాలు చూపించడానికి ప్రయత్నిస్తున్న పెతందారులపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులను వేడుకున్నారు

## ఎస్ఐఆర్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి



**రాజేంద్రనగర్,జూన్20(జనంసాక్షి) :** ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, ఈఆర్వో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రాజేంద్రనగర్ తహశీల్దార్, ఏఈఆర్వో బొమ్మ రాములు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్వో సూపర్‌వైజర్లకు ప్రత్యేక సమగ్ర సవరణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయం తో బాధ్యతాయుతంగా పనిచేసి ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, నిబంధనల మేరకు వివరాలు సేకరించాలని బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని అన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేలా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ నవత, మాస్టర్ ట్రైనర్లు లాలయ్య, రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించండి

### లింగరావుపల్లిలో ఘనంగా బడిబాట కార్యక్రమం: సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి జూన్ 20(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన,గుణాత్మక విద్య అందుతుందని సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాల బడిబాట పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతంకై ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలని తెలిపారు.అనంతరం పాఠశాలల్లో ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు ప్రసన్న,ఆనంద్ రావు,వార్డు సభ్యులు రాజమౌని భాగ్య,శ్రీజ,చింతలపల్లి సురేందర్ రెడ్డి,బొచ్చుపల్లి శేఖర్,అంగన్వాడీ టీచర్స్ భారతి,రత్నమ్మ,సాత్విక,మహిళ సంఘం అధ్యక్షురాలు వసంత,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళాలు, బాల బాలికలు తదితరులు ఉన్నారు.

# మణికొండ, నెక్నాంపూర్ సమస్యల పరిష్కారానికి హైడ్రా కమిషనర్‌కు వినతి



**రాజేంద్రనగర్,జూన్20(జనంసాక్షి) :** మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాలకు సంబంధించిన పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రతినిధుల బృందం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో నార్సింగి విద్యుత్ శాఖ ఏఈ వి. మణికాంత సర్వే నెం.31లో సుమారు 1000 చదరపు గజాల ప్రభుత్వ భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. దీనిపై సంబంధిత తహసీల్దార్ , జిల్లా కలెక్టర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.అలాగే నెక్నాంపూర్, మణికొండ ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ సమస్యలు, సర్వే నెం.44/1, 44/2లో ప్రభుత్వ భూముల పరిరక్షణ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, వైఎస్సార్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్‌ల సంరక్షణ అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే హైడ్రా ఆధ్వర్యంలో ప్రజలకు అప్పగించిన పార్కులు, ఓపెన్ స్పేస్‌ల అభివృద్ధి కోసం సీఎంసీ కమిషనర్‌తో మాట్లాడి అవసరమైన చర్యలు చేపడతామని రంగనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బి. ఉపేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహమ్మద్, ఖుర్షీద్ సాబ్, అతిఫ్ ఇషాక్, వసంత్, సుజాత, రూప, స్వాతి, శ్రీని, సిద్ధు, రాజు, కోటి రామ్ ప్రసాద్, శ్యామల, పద్మారావు వెంకటేశ్వర కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# మద్యం మత్తులో ఆర్టీసీ బస్సుపై యువకుడు దాడి

**తలకొండపల్లి జూన్ 20(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్సుపై యువకుడు మద్యం మత్తులో రాయితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. మిడ్జిల్ నుండి సంతోష్ నగర్ వెళ్లే ౹+ 07 ఖ0088 గల ఆర్టీసీ బస్సుపై యువకుడు రాయితో దాడి చేయడంతో సైడ్ అద్దం పూర్తిగా ద్వంసం అయింది. అందులో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంబవించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేశారు.

# బీజేపీ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్‌గా ఫణి భూషణ్ చింతపల్లి నియామకం



**కాప్రా, జూన్ 20 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్‌గా శ్రీ ఫణి భూషణ్ చింతపల్లిని పార్టీ నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఫణి భూషణ్ చింతపల్లి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎండోమెంట్ సెల్ ద్వారా దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి, హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా నిరంతర కార్యాచరణ ద్వారా ఎండోమెంట్ సెల్‌ను మరింత బలోపేతం చేసి, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, హిందూ ధార్మిక విలువల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. 2028-29 నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని, ఆ దిశగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాలయాల రక్షణ, ధర్మ పరిరక్షణ, దేశ సేవే లక్ష్యంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఫణి భూషణ్ చింతపల్లి తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం

### తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఢిల్లీ నమూనావే..

### తెలంగాణలో ఆమ్ ఆద్మీ ని గెలిపిస్తే విద్య, వైద్యం ఫ్రీగా అందిస్తాం : రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్



**ముషీరాబాద్, జూన్ 20 (జనంసాక్షి):** ఏ రాజకీయ నేపథ్యం లేకుండానే, సామాన్య ప్రజల సమస్యల కోసం పోరాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పాటైందని, ఢిల్లీలో ప్రజలకు తాగునీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఆ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమ సుదర్శన్ జిల్లోజుల ఆధ్వర్యంలో జనత చైతన్య సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్, దిడ్డి సుధాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ.. ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై పోరాడారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత నీటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం అమలవుతున్న కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా ఢిల్లీ నమూనాను అనుసరించి అమలవుతున్నాయని ఆరోపించారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చే నిధులతో అమలవుతున్న పథకాలను వ్యక్తిగత ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. బాటసింగారం ప్రాంతాల్లో ఆసుపత్రులు, విద్యా సదుపాయాలు తగిన స్థాయిలో లేవని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనను "బుల్డోజర్ రాజ్"గా అభివర్ణించిన వారు, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పాలన సాగుతోందని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశం ఇస్తే నాణ్యమైన విద్య, వైద్యం, ఉచిత నీరు, ఉచిత విద్యుత్ వంటి సేవలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. సభకు హాజరైన ప్రజల్ని వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బుర్ర రామ గౌడ్, అన్సారి, మహమ్మద్ సోహెల్, సయ్యద్ హైదర్, జావేద్, షరీఫ్, రాజు లతోపాటుగా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెక్యూరిటీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోలన్న హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ జూన్ 20( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన సెక్యూరిటీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్దన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# డ్రై బజార్ ప్రారంభోత్సవం

**హయత్‌నగర్, జూన్ 20 (జనం సాక్షి)**

హయత్‌నగర్ జాతీయ రహదారి పక్కన, సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డ్రై బజార్" స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, నాయకులు లింగారెడ్డి, హరీష్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.





## నోట్ బుక్స్ పార్త్య పుస్తకాలు పంపిణీ చేసిన గుబ్బడి పత్తేపూర్ గ్రామ సర్పంచ్ మేకల సామెల్

**నవాబుపేట్ జూన్ 20( జనం సాక్షి) :** నవాబుపేట మండలం పరిధిలోని గుబ్బెడి పత్య పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన విద్య సంవత్సరనికి సంబంధించిన నోట్ బుక్స్ పార్త్య పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మేకల సామెల్ స్వయంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పార్త్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్య బలమైన పునాది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోనీ విద్యలో రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువులు తల్లిదండ్రులు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ మాట్లాడుతూ గ్రామ సర్పంచి మేకల సామెల్ విద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాల అభివృద్ధికి సహకరించారని అభినందించారు. అంగన్వాడి సెంటర్ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ ను విద్యార్థులకుపంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, గ్రామ ఉపసర్పంచ్ అక్బర్, గ్రామం పంచాయతీ కార్యదర్శి పాండు, యూసుఫ్, గ్రామం పంచాయతీ వార్డు సభ్యులు మేకల శ్రీలత, జగదీష్,వరలక్ష్మి,నిర్మల, పర్వీన్ బేగం,రామచంద్రయ్య, శ్రీలత, అంగన్వాడి టీచర్ లక్ష్మి, గ్రామ పెద్దలు చంద్రయ్య, కిష్టయ్య, నర్సింలు, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మర్పల్లి రోడ్డు విస్తరణ పనుల నిర్లక్ష్యం

### దుమ్ముదూళితో ఇబ్బందులు ,జ్వరాల బారిన పడుతున్న ప్రజలు



**మర్పల్లి జూన్ 20 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోనీ న్యూ బస్టాండ్ రోడ్ ప్రతిరోజు రద్దీగా ఉంటుంది. మండల ప్రజలు ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల నిమిత్తం ఇదే ప్రధాన రోడ్డు మార్గం కావడంతో ఇదే మార్గాన్ని ఎంచుకుంటారు. రోడ్డు విస్తరణ పనులలో అలసత్వం కారణంగా ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు విస్తరణ పనుల కోసం పాత రహదారిని పూర్తిగా తొలగించి ఎర్రమట్టి వేసి లెవెలింగ్ చేసినప్పటికీ, తదుపరి పనులు నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎర్రమట్టి రోడ్డుపైనే వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో భారీగా దుమ్ముదూళి ఎగసిపడుతోంది. ముందుగా వెళ్తున్న వాహనాల వల్ల లేచే దుమ్ము వెనుక వచ్చే వాహనదారుల కళ్లలో పడుతూ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా రోడ్డు పక్కన ఉన్న దుకాణాల్లోకి దుమ్ము చేరి వ్యాపారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము కారణంగా వ్యాపారం దెబ్బతింటోందని షాపు యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌తో ప్రతిరోజూ నీరు చల్లించేలా చర్యలు తీసుకోవాలని, దుమ్ము నియంత్రణతో పాటు పనులను వేగంగా పూర్తి చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో

# ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్ ముగింపు

**హయత్‌నగర్, జూన్ 20 (జనం సాక్షి)**



రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన "ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్" టీచింగ్ ఇంటర్న్‌షిప్ శనివారం ఘనంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ కాలేజియేట్ విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అన్న--అక్క మెంటార్‌షిప్/ఇంటర్న్‌షిప్" కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణను నిర్వహించారు. "డిజిటల్ భవిష్యత్తు కోసం ఏఐ ద్వారా విద్యావేత్తలను సాధికారపరచడం" అనే అంశంపై ఈ కార్యక్రమం సాగింది. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు అధ్యక్షత వహించగా, మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన డా. పి. బిక్షపతి మాస్టర్ ట్రైనర్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారు. డిజిటల్ యుగంలో ఏఐ ఆధారిత సాధనాలు విద్యార్థులను మెరుగైన ఉపాధ్యాయులు, అభ్యాసకులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఫీడ్‌బ్యాక్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు శిక్షణపై సానుకూల స్పందన వ్యక్తం చేశారు. క్లాస్‌రూమ్ టూల్స్, ఏఐ ఆధారిత మూల్యాంకన పద్ధతులు తమ భవిష్యత్ బోధనా వృత్తికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. తరగతి గదుల్లో ఏఐని నైతికంగా వినియోగించే అవగాహన, ఆత్మవిశ్వాసం ఈ కార్యక్రమం ద్వారా లభించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఏఐకి సిద్ధంగా ఉండే పట్టభద్రుల తయారీలో ఈ ఇంటర్న్‌షిప్ కీలకంగా నిలిచిందని డా. బాల నరసింహ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిడిసి హయత్‌నగర్‌లో విజయవంతంగా అమలు చేసిన నోడల్ అధికారులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. బాల నరసింహ, ఎన్. నరసింహ, ఎన్. బాల, డా. మధు, డా. నరసింహ (అకాడమిక్ కోఆర్డినేటర్), డా. శేఖర్, డా. మక్ల, డా. యాదగిరి, డా. అవేస్, మహమ్మద్, డా. దుర్గాప్రసాద్, రజిత, మమత, ఉమారాణి, పెద్దయ్య, మరియదాస్, నాగరాజు, రాజేశ్వరి తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

**హయత్ నగర్, జూన్ 20 (జనం సాక్షి) :**



ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని గణేష్ ఫంక్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఖాలీద్‌తో కలిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సూచనలు, భారతీయ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని, యువజన కాంగ్రెస్‌కు పార్టీ తగిన ప్రాధాన్యం కల్పిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ కె.ఆర్. భవ్య, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు యరమల రామచంద్రారెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, సాగర్, విద్యారెడ్డి, పాలడుగు నాగార్జున, శివకుమార్, సుభాన్ యాదవ్, దళపతి పాల్గొన్నారు.

